కేజీబీవీలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం

కొడంగల్, మార్చి4 : కొడంగల్ కేజీబీవీ పాఠశాలలో ప్రాజెక్టు తృప్తి పేరుతో బీపీసీఎల్, లెర్నింగ్ కర్వ్ సంస్థల ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఆడపిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వాటర్‌ప్లాంట్, వాటర్ బాటిల్స్ సదుపాయం కల్పించారు. కొడంగల్‌తో పాటుగా కుల్కచర్ల, తాండూరు, వికారాబాద్‌లోని కేజీబీవీ పాఠశాలల్లో చదువుతున్న వారికి ఈ సదుపాయం కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి లెర్నింగ్ కర్వ్ సంస్థ సభ్యులు స్వప్న, తులసి, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్రవంతి, దేవి, ఉపాధ్యాయబృందం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం..

మర్పల్లి, మార్చి 4: మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు నాయకుడు సురేశ్ యాదవ్ తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో రూ.40 లక్షలు ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.30 లక్షలు మొత్తం రూ.70 లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, నాయకులు రాములు యాదవ్, నాగేశ్, సురేశ్, రామేశ్వర్, రాజు, రాఖేశ్, నర్సింహులు యాదవ్, మహేశ్, సాయికుమార్, షఫీ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ..

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో కలం

పరిగి, మార్చి 4: నర్సరీలలో ప్రతిరోజు మొక్కలకు తప్పనిసరిగా వాటరింగ్ చేయించాలని పరిగి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.ఎ.కరీం సూచించారు. మంగళవారం పరిగి మండలం షోండేపూర్, రంగంపల్లి, రూప్‌ఖాన్‌పేట్ గ్రామపంచాయతీలను ఎంపీడీవో సందర్శించారు. ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రూప్‌ఖాన్‌పేట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఎంపీడీవో కరీం మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలలో షెడ్ నెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధిహామీ పనులు వేగవంతం చేయాలని, పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 50 నుంచి 100 మంది కూలీలు తప్పనిసరిగి పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందేలా చూడాలన్నారు. గ్రామాలలో ఎక్కడైనా నీటి ఇబ్బందులుంటే వెంటనే పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

చింతకుంట గ్రామంలో పోలీస్ కళాబృందంతో అవగాహన కార్యక్రమం

ధారూరు,మార్చి 4; మద్యం తాగి వాహనాలను నడపరాదని, మైనర్లు బైక్ నడపరాదని ధారూరు ఎస్ఐ బి.అనిత సూచించారు. సోమవారం రాత్రి పోలీస్ కళాబృందంతో ధారూరు మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ అనిత మాట్లాడుతూ మైనర్ల వాహనాలను నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరి ధరించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదన్నారు. బాల్య వివాహాలు చేయరాదని, మహిళలకు 18సం, పురుషులకు 21సం, రాలు నిండిన తర్వాతనే పెండ్లి చేయాలన్నారు. మాదకద్రవ్యాలు డ్రగ్స్ గంజాయి కో కాయిన్ నిషేధం గురించి, రోడ్డు భద్రత, అన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, డయల్ 100, సీటీం 181, మానవ అక్రమ రవాణా 1098, సైబర్ క్రైమ్ 1930 టోల్ ఫ్రీ నం, అంట రానితనం, మహిళలపై జరుగుతున్న నేరాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

పాఠశాల రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈవో వెంకట్

దోమ, మార్చి 4: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని మండల విద్యాధికారి వెంకట్ అన్నారు. మండల పరిధిలోని మెట్టుగడ్డ తండా ప్రభుత్వ పాఠశాలను ఎంఈవో వెంకట్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడంతో పాటుగా, ఉపాధ్యాయులచేత మోడల్ లెసన్‌లను సైతం పరిశీలించారన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను విద్యార్థుల చదువును పరిశీలించారు. విద్యార్థులు ఆంగ్లం, తెలుగు ధారళంగా చదవడం విని వారిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారా యణ, ఉపాధ్యాయుడు రాకేశ్, సీఆర్పీ రెడ్యానాయక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

కొడంగల్, ఫిబ్రవరి 4: ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పరీక్షలు కొనసాగునున్నట్లు తెలిపారు. బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం తో పరీక్షలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. స్థానిక కళాశాలలో ఏ,బీ రెండు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. మొదటి రోజు తెలుగు, హిందీ, ఉర్దూ భాషలకు సంబంధించి పరీక్ష జరగనున్నట్లు పేర్కొన్నా రు. ఏ సెంటర్‌లో 297 మంది, బీ సెంటర్‌లో 320 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావల్సి ఉంది. ఉదయం 9 గంటలకు నుంచి 12గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని, విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుంచి 9 గంటల వరకు పరీక్షా కేంద్రంలో ఆనుమతించనున్నట్లు తెలిపారు. 9.05నిషాల తరువాత పరీక్ష హాల్ లోకి అనుమతి ఉండదని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు అర గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు పరీక్ష సమయాన్ని గమనించి ముందుగా చేరుకోవాలని పేర్కొన్నారు. తప్పకుండా హాల్ టికెట్ దగ్గర ఉంచుకోవా లని ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించమని తెలిపారు.

కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల

కులకచర్ల: ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీరామలింగేశ్వర జూనియర్ కళాశాల, వివేకానంద జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తెలిపారు. రెండు కళాశాలల్లో బుధవారం నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మొదటి రోజ 222మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 190 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షాకేంద్రంలో అన్ని వసతులను ఏర్పాటు చేశామని అన్నారు.

దొంగ అరెస్టు..

- 2.5తులాల బంగారం, 1.5తులాల వెండి స్వాధీనం
- పట్టుబడతాననే ఉద్దేశంతో సెల్ ఉపయోగించలేదు

పరిగి, మార్చి 4: పరిగిలోని ఎన్‌టీఆర్ కాలనీలో గల ఒక ఇంటిలో దొంగతనానికి పాల్పడిన దొంగను పరిగి పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల ఒకటవ తేదీన పట్టణంలోని ఎన్‌టీఆర్ కాలనీలోని సయ్యద్ ఫెరోజ్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తి దొంగతనానికి పాల్పడి పారిపోతుండగా వారు పట్టుకునేందుకు ప్రయత్నించగా ఆ వ్యక్తి వారిని కొట్టి గాయపరిచి దొంగిలించిన వస్తువులతో పారిపోయాడు. ఫెరోజ్ ఫిర్యాదు మేరకు పరిగి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలావుండగా మంగళవారం పరిగి పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండడంతో పట్టుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా సంతనూతలపాడుకు చెందిన తన్నీరు శ్రీనుగా చెప్పాడు. పోలీసులు విచారణ చేయడంతో అతడు పలు దొంగతనాలకు పాల్పడిన కరడుగట్టిన దొంగగా తేలింది. ఫోన్ ఉపయోగిస్తే లొకేషన్ ఆధారంగా పోలీసులకు దొరికిపోతాననే ఉద్దేశంతో శ్రీను ఫోన్ ఉపయోగించకుండా పలు దొంగతనాలకు పాల్పడ్డాడు. అతడి చిన్నతనంలోనే తల్లి చనిపోవడంతో ఎవరు సరిగా చూడకపోవడం వల్ల దొంగతనాలకు పాల్పడుతున్నాడు. గతంలో ప్రకాశం, బాపట్లలో పలు దొంగతనాలకు పాల్పడ్డాడు. తర్వాత కరీంనగర్ జిల్లా చొప్పదండిలో దొంగతనం చేయగా పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు పంపించారు. కరీంనగర్ పోలీసులు అతడిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించగా 2023 సెప్టెంబర్‌లో జైలు నుంచి విడుదలయ్యాడు. ఎక్కడ కూలీ పని చేసినా తాగి, తినడానికి డబ్బులు సరిపోకపోవడంతో శ్రీను మళ్లీ దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో పరిగి మండలం సుల్తాన్‌పూర్‌లో ఒక ఇంట్లో బంగారు ఆభరణాలు దొంగిలించాడు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు. షాద్‌నగర్‌లో ఒక ఇంట్లో నగదు దొంగిలించాడు. ఈనెల ఒకటవ తేదీన పరిగిలో దొంగతనం చేసినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు శ్రీనును అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 2.5తులాల బంగారు, 1.5 తులాల వెండి ఆభరణాలు, రూ.2000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

రేపు చెక్కుల పంపిణీ

బషీరాబాద్, మార్చి 4 : ఈ నెల 6న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేశ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలో 3 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో తాండూరు శాసన సభ్యులు బుయ్యని మనోహర్‌రెడ్డి ముఖ్య అథితిగా హాజరవుతారని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 59 మంది లబ్ధిదారులకు గాను రూ. 5,906,844 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

ఆర్థిక సాయం అందజేత

వికారాబాద్, మార్చి 4 : ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రమేశ్ మృతి బాధాకరమని డీఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. వికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ మృతి చెందిన సంఘటన తెలుసుకొని మంగళవారం డీఆర్డీవో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రమేశ్ కుటుంబానికి డీఆర్డీవో కార్యాలయం నుంచి రూ.20 వేలు అందించగా, వారితో పాటుగా ఫీల్డ్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు కలిసి మరో రూ.30వేలను ఎంపీడీవో వినయ్ కుమార్‌తో కలిసి అందజేశారు. అనంతరం మృతుడు రమేశ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారితో పాటు ఎంపీడీవో కార్యాల య సూపరింటెండెంట్ చెన్నారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

యువకుడు ఆత్మహత్య

వికారాబాద్, మార్చి 4 : ఉరి వేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ పట్టణంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ పట్టణంలోని అరోమాడిష్ హోటల్‌లో పని చేసే ప్రణిత్ అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సొంత ఊరు కులకచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామం కాగా... కొంత కాలంగా వికారాబాద్ పట్టణంలోనే స్థిరపడ్డారు. ఈ విషయంపై పోలీసులను సంప్రదించగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

విద్యార్థి ఆత్మహత్యాయత్నం

మాదాపూర్, మార్చి 4: పాఠశాల విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన మియాపూర్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ క్వాంటమ్ లీఫ్ స్కూల్లో చోటుచేసుకుంది. తోటి విద్యార్థులు కథనం ప్రకారం ... గోకుల్ ప్లాట్స్ లోని క్వాంటమ్ లీఫ్ పాఠశాలలో 10 వ తరగతి. చదువుతున్న హర్ష వర్ధన్ ఈ నెల 3 వ తేదీన పాఠశాల 6 వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తోటి విద్యార్థులు పాఠశాల సిబ్బంది సహాయం తో సమీప దావాఖానాకు తరలించారు. పరీక్షల నిర్వహించిన వైద్య సిబ్బంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

ఏఐ ఆధారిత బోధన పరిశీలన

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధనను పరిశీలిస్తున్న డీఈవో రేణుకాదేవి

తాండూరు, మార్చి4 : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన కార్యక్రమాన్ని పక డ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణం సాయిపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన కార్యక్రమాన్ని ఎంఈవో వెంకటయ్యగౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు స్వయంగా కంప్యూటర్‌ను ఉపయోగిస్తూ నేర్చుకోవడం సంతోషమన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య గౌడ్, ప్రధానోపాధ్యాయుడు పి.నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువ : సీపీ

మన్సూరాబాద్, మార్చి 4: మహిళల్లో సంకల్పశక్తి ఎక్కువగా ఉంటుందని, జీవితంలో ఎదురయ్యే ఎన్నో వివక్షలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతున్నారని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాచకొండ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నాగోల్‌లోని పి.బి.ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. సీపీ సుధీర్‌బాబు మాట్లాడుతూ..దేశంలో అన్ని రంగాల్లోనూ పురుషుల కంటే మహిళలే మెరుగ్గా రాణిస్తూ దేశాభివృద్ధిలో తమదైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. లాయర్లుగా, పోలీసు అధికారులుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, విద్యావేత్తలుగా, ప్రతి రంగంలోనూ పనిచేస్తూ తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ, యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేశ్‌చంద్ర, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, అడ్మిన్ డీసీపీ ఇందిరా, మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీలు మల్లారెడ్డి, శ్రీనివాసులు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, సైబర్ క్రైమ్ డీసీపీ నాగలక్ష్మి, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

పరిగి, మార్చి 4: పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థినులు చక్కగా చదువుకోవాలని పరిగి మండల విద్యాధికారి ఎం.గోపాల్ సూచించారు. మంగళవారం పరిగి మండలం నస్కల్‌లోని కెజిబివి పాఠశాలను ఎంఈవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులతో మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున చక్కగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు మంచి భోజనం అందేలా చూడాలని చెప్పారు.

ఇంట్లో అగ్ని ప్రమాదం.. వృద్ధురాలు మృతి

మల్కాజిగిరి, మార్చి 4: ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకొని ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ తెలిపిన కథనం ప్రకారం.. ఎన్ ఎన్ ఎండీసీ కాలనీకి చెందిన హీరాదేవి(77)కూతురు సువర్ణలతతో కలిసి ఉంటుంది. సోమవారం ఉదయం సువర్ణలతతోపాటు కుమారుడు అశ్విన్ తో కలిసి కోర్టు పనిమీద బయటకు వెళ్లారు. మధ్యాహ్నం అశ్విన్ ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో నుంచి పొగలు వస్తున్నాయి. వెంటనే లోపలికి వెళ్లి చూడగా.. అమ్మమ్మ హీరాదేవి పూర్తిగా కాలిపోయి మంచంపై పడి ఉంది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం లాలాగూడలోని రైల్వే దవాఖానకు తరలించారు. అప్పటికే హీరాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కాగా, షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించి ఉండొచ్చని పోలీసులు తెలిపారు.

నిధుల కొరతతోనే ఆలస్యం

భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంఈవో చంద్రప్ప

బంట్వారం/కోట్‌పల్లి, మార్చి 4: 'సా.....గుతున్న పనులు' అనే శీర్షికతో 'నమస్తే తెలంగాణ' లో మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జిల్లా విద్యాశాఖాధికారుల ఆదేశాల మేరకు మండల ఎంఈవో చంద్రప్ప కరీంపూర్ సమీపంలో కొనసాగుతున్న కేజీబీవీ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడే ఉన్న సైట్ ఇంజినీయర్ కిశోర్‌తో ఆయన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.... సుమారు 300 వందల మంది విద్యార్థుల సౌకర్యార్థం భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు అయితే ఇప్పటికే నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉన్నప్పటికి నిధుల కొరత కారణంగా ఆలస్యమవుతుందన్నారు. మరిన్ని నిధుల కొరకు ప్రపోజల్స్ పంపినట్లు చెప్పారన్నారు. ప్రభుత్వ ఆమోదం రాగానే పనులు పూర్తి చేస్తామన్నారు. వచ్చే యేడాది విద్యా సంవత్సరం ఇక్కడే తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంఈవో చెప్పారు. ఈ నిర్మాణ పనులపై జిల్లా విద్యాశాఖాధికారికి నివేదించనున్నట్లు ఆయన చెప్పారు.

రౌడీషీటర్ అరెస్ట్

సిటీబ్యూరో, మార్చి 4(నమస్తే తెలంగాణ): బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత కొంత కాలంగా పరారీలో ఉన్న రౌడీషీటర్ అలీ బిన్ మహమూద్ జబ్రీ అలియాస్ జబ్రీని సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అలీబిన్‌పై హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 21 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, ల్యాండ్ గ్రాబింగ్, చీటింగ్, ఫోర్జరీ, బెదిరించడం, హత్యాయత్నాలు వంటి కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. నిందితుడు పరారీలో ఉండటంతోపాటు కోర్టు ట్రయల్స్ కూడా అటెండ్ కాకపోవడంతో అలీబిన్‌పై కోర్టు 11 నాన్ బెయిలబుల్ వారెంట్లను జారీ చేసిందని వారు పేర్కొన్నారు.

రైలు ఢీకొని యువకుడు మృతి

మారేడ్‌పల్లి, మార్చి4: రైలు ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సచిన్ శుక్లా(15) అల్వాల్ రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

కారులో మంటలు..

బండ్లగూడ, మార్చి 4: నడుస్తున్న కారులో మంటలు చెలరేగిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వేపై మంగళవా రం మధ్యాహ్నం ఎస్ ఎక్స్ 4 సుజికి కారు ఆరంఘర్ నుంచి మెహిదీపట్నం వైపు వెళ్తున్నది. కారులో నుంచి పొగలు రావడం గమనించిన డ్రైవర్ అప్రమత్తమై కారు దిగిపోయాడు. అనంతరం కారు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. బాధితుడు ఎక్కడా ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★Open Plot for Sale at Shadnagar, Lakshmi Garden City, Sree Durga Estates, Kamsanpally (V), Farooq Nagar, Commercial Corner (Plot No. 30), 206 Sq.yards. Price: 12,000/- per Sq.yard. Bus Depo to 5 Km. 9247775531 / 9346298485.
NT-330596

CHANGE OF NAME

★I, SHIVARAJ SULTANPOOR, S/o. Ananthaiah Sultanpoor, R/o. 6-8-92, Gandhinagar, Tandur, Vikarabad (Dist.), hereby inform that My Name as per my SSC Memo mentioned as SHIVARAJ SULTANPOOR, but as per my Aadhar mentioned as S.SHIVA RAJU, above mentioned both names are belong to me only.
NT-Vamshi

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వైభవంగా కల్యాణం..

బొంరాస్‌పేట్, మార్చి4 : మండల పరిధిలోని నాందార్‌పూర్ గ్రామంలో ఒగ్గుడోలు ప్రదర్శనలు, పోతరాజుల విన్యాసాలతో మల్లన్న స్వామి కల్యాణాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మల్లి కార్జున ఒగ్గుకళా సేవాసమితి వ్యవస్థాపకు అధ్యక్షుడు ఒగ్గు బీరప్ప తన నివాసంలో మల్లన్న స్వామికి కల్యాణం నిర్వహించారు.

PUBLIC NOTICE

It is informed to all the public that my client M/s. M. K. Constructions, rep. by its Proprietor Smt. Malavika Kaur, W/o. Sri. Supreet Singh, aged about 31 Years, Occ: Business, R/o. Plot No. 73, Gruhalakshmi Colony, Kakaguda, Tirumalgiri, Secunderabad., have been intended to purchase All that the Plot No. 170, admeasuring 200 Sq. Yards, of Renuka Enclave, in Sy. Nos. 43 & 45, situated at Kuntloor Village & Grampanchayat, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District., from its rightful owner Smt. M. Krishna Kumari.

In this regard, my client had paid token advance, and entered into agreement of sale, if any individual/ unit having any objections on the above said property may contact to the below address with the relevant documents personally or through their counsel within 10 days from the date of this publication. Otherwise, my client will intend sale transaction. Thereafter if disputes or claims will not be entertained and ou are also liable for cost and conse qences thereof.

Sd/- R. SRUJANA
Advocate
Room No. 6, 4th Floor, Srinath Commercial Complex, S.D. Road, Patny Center, Secunderabad - 03. Phone: 040-35738130

PUBLIC NOTICE

It is informed to all the public that my client M/s. M. K. Constructions, rep. by its Proprietor Smt. Malavika Kaur, W/o. Sri. Supreet Singh, aged about 31 Years, Occ: Business, R/o. Plot No. 73, Gruhalakshmi Colony, Kakaguda, Tirumalgherry, Secunderabad., have been intended to purchase All that the Plot No. 206 (West Facing), admeasuring 200 Sq. Yards, of Renuka Enclave, in Sy. No. 49, situated at, Kuntloor Village & Grampanchayat, Hayathnagar, Revenue Mandal, Ranga Reddy District., from its rightful owner Sri. Ch. S. Prasad.

In this regard, my client had paid token advance, and entered into agreement of sale, if any individual/ unit having any objections on the above said property may contact to the below address with the relevant documents personally or through their counsel within 10 days from the date of this publication. Otherwise, my client will intend sale transaction. Thereafter, If any disputes or claims will not be entertained and you are also liable for cost and consequences thereof.

Sd/- R. SRUJANA
Advocate
Room No. 6, 4th Floor, Srinath Commercial Complex, S.D. Road, Patny Center, Secunderabad - 03. Phone: 040-35738130

GENERAL PUPLIC NOTICE

Date: 04-03-2025

The General public is hereby informed that my client Sri Musturi Mohammed Shahid and Smt. Shazia Nagendra Prasad Vaddadhi, R/o. Chandanagar, Hyderabad are intending to purchase the Agriculture land in Sy.No. 89/3/ AA, Admeasuring Ac. 0-15 gts., situated at Ward No. 14, Alampally Village, Vikarabad Municipality and Vikarabad District from Manchanpally Ramulu, S/o. Late Manchanpally Anthaiah, Aged 60 years, Occ: Agriculture, R/o. H.No. 4-8-85, Allampally, Ward No. 14, Vikarabad Muncipality and Vikarabad District-501 101, Aadhar No. 863832507360. If anyone have any objection including (the Family Members of Mr. Manchanpally Ramulu) in respect of the Agriculture land in Sy.No. 89/3/AA, Admeasuring Ac. 0-15 gts. You Contact me within the 15 days from the date of this General Public notice.

Sd/- CH. VENKATESH, Advocate
R/o. Opp. Thirumal Hills Colony, S.A.P. College Road, Ramaiah Guda, Vikarabad Mandal & District,
Mobile No: 9160750916.

మన రాష్ట్